# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం05 నవంబర్2024

Digital Edition


## వాట్సాప్85 లక్షల ఖాతాలపై నిషేధం



ప్రజా గొంతుక డెస్క్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయింది. ఉదయం లేచింది నుంచి రాత్రి పడుకోబోయే వరకు వాట్సాప్లోనే మునిగి తేలుతున్నారు. అయితే వాట్సాప్లో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై వాట్సాప్ సంస్థ కొరడా ఝులిపిస్తోంది. అలాంటి ఖాతాలను బ్యాన్ చేస్తోంది..సెప్టెంబర్లో పాలసీని ఉల్లంఘించిన 85 లక్షలకు పైగా భారతీయ వాట్సాప్ ఖాతాలను వాట్సాప్ నిషేధించింది. కంపెనీ తన నెలవారీ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. వినియోగదారుల భద్రతను పెంచడానికి, ప్లాట్ఫారమ్ను దుర్వినియోగం చేయకుండా నిరోధించడానికి కంపెనీ ఈ చర్య తీసుకుంది. అంతకుముందు ఆగస్టులో భారతదేశంలో 84 లక్షల ఖాతాలు నిషేధించింది. వాట్సాప్ నివేదిక ప్రకారం.. సెప్టెంబర్ 1, సెప్టెంబర్ 30 మధ్య వాట్సాప్ 85,84,000 ఖాతాలను నిషేధించింది. వాటిలో 16,58,000 ఖాతాలు వినియోగదారుల నుండి ఎటువంటి నివేదికలు అందుకోకముందే మూసివేసింది. 600 మిలియన్లకు పైగా వినియోగదారులను కలిగి ఉన్న వాట్సాప్కు సెప్టెంబర్ నెలలో 8,161 ఫిర్యాదులు అందాయి. వాటిలో 97 పై చర్యలు తీసుకుంది.దీనికి సంబంధించి కంపెనీ స్పందిస్తూ, మా పనిలో పారదర్శకతను నిర్వహిస్తున్నాము.. భవిష్యత్ నివేదికలలో మా ప్రయత్నాల గురించి పూర్తి సమాచారాన్ని అందించాము. ఇటువంటి ఖాతాలపై దృష్టి సారించి నిషేధిస్తామని వాట్సాప్ తెలిపింది. వినియోగదారుల ఫీడ్బ్యాక్పై చాలా శ్రద్ధ వహిస్తామని, తప్పుడు సమాచారాన్ని నిరోధించడంలో, సైబర్ భద్రతను ప్రోత్సహించడంలో నిపుణులతో కలిసి పని చేస్తామని తెలిపింది.

## ఏడాదిలోపే రెండోసారి టెట్..



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. నవంబర్ 5 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. 2025 జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్లైన్లో కంప్యూటర్ బేస్డ్ పరీక్ష నిర్వహించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం గతంలో పేర్కొంది. ఈ సంవత్సరం మే 20వ తేదీ నుంచి జూన్ 2 వరకు ఆన్లైన్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. రెండో టెట్ను నవంబరులో నోటిఫికేషన్ జారీ చేసి జనవరిలో పరీక్షలు జరుపుతామని గత ఆగస్టులో జాబ్ క్యాలెండర్ విడుదల సమయంలో ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది.టెట్ పేపర్-1కు డీఈడీ, పేపర్-2కు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులు. స్కూల్ అసిస్టెంట్గా పదోన్నతి పొందేందుకు టెట్ అర్హత ఉండాలని చెబుతుండటంతో వేల మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా పరీక్షకు హాజరుకానున్నారు. టెట్ ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటివరకు తొమ్మిది సార్లు పరీక్షలు నిర్వహించగా... జనవరిలో పదోసారి జరగనుంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత మే పరీక్షతో కలుపుకొని ఆరుసార్లు పరీక్షలు జరిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండోసారి టెట్ను నిర్వహిస్తుండటం విశేషం.

## నేనే హోం మంత్రి బాధ్యతలు తీసుకుంటా..



ప్రజా గొంతుక డెస్క్ హోంమంత్రి పదవిని ఉద్దేశించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హోంమంత్రిని అయితే రాష్ట్రంలో పరిస్థితులు వేరేగా ఉంటాయని చెప్పారు. ఏపీలో జరుగుతున్న ఘటనలకు హోంమంత్రి వంగలపూడి అనిత బాధ్యత తీసుకోవాలన్నారు.డిప్యూటీ సీఎం పవన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాల విషయంలో అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. క్రిమినల్కు కులం, మతం ఉండదు. రేప్ చేసిన వాళ్లను అరెస్ట్ చేయడానికి కులం అడొస్తుందా? అధికారులు ఏం చేస్తున్నారు.. క్రిమినల్స్ను వదిలేయమని చట్టం చెప్తోందా అని ప్రశ్నించారు. పోలీసులు, కలెక్టర్లు పదే పదే చెప్పించుకోవద్దని పవన్ హెచ్చరించారు. లా అండ్ ఆర్డర్ కీలకమైనది. శాంతిభద్రతలు కాపాడటంలో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదన్నారు. మేము ఎవరినీ వెనకేసుకు రావడం లేదు.. మీరు కూడా వెనకేసుకు రావద్దన్నారు పవన్.హోం మంత్రి అనిత కూడా బాధ్యతగా వ్యవహరించాలన్నారు డిప్యూటీ సీఎం పవన్. తాను హోం మంత్రి బాధ్యతలు తీసుకుంటే పరిస్థితులు వేరేలా ఉంటాయన్నారు. అందరూ బాగుండాలని కోరుకునే వాడిని నేను. మాది ప్రతీకార ప్రభుత్వం కాదు.. అలాగని చేతగాని ప్రభుత్వం కాదు. అధికారులు అలసత్వం వహిస్తే తానే హోం మంత్రి బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

## ఈ నెల 8న సీఎం పాదయాత్ర...



ప్రజా గొంతుక డెస్క్ ఈ నెల 8న తన పుట్టిన రోజు సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు.ఈ నెల 8న తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు. అదే రోజు మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేసే అవకాశం ఉంది. భువనగిరి నుంచి వలిగొండ వైపు పాదయాత్ర చేయనున్నారని సమాచారం. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. మరోవైపు మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డితో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. మంత్రి కోమటిరెడ్డితో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నాయకులు చర్చించారు.నిధుల సమీకరణపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన దీన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఖజానాకు అదనపు నిధుల సమీకరణపై సమావేశంలో చర్చించారు. సంబంధిత శాఖల అధికారులతో ఉపసంఘం చర్చలు సాగాయి.అనంతరం వైటీడీఏ , జిల్లా అధికారులతో ఆలయ అభివృద్ధి పనులపై రేవంత్ సమీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బొల్లేపల్లి, సంగెం, భీమలింగం వంతెన వరకు సీఎం క రేవంత్ మూసీ పునరుజ్జీవన ప్రజా చైతన్య పాదయాత్ర చేయనున్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేయనున్నారు సీఎం. తరువాత మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్ లైన్ ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేస్తారు. సీఎం పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యవేక్షించనున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లపై పొంగులేటి కీలక ప్రకటన




ప్రజా గొంతుక డెస్క్ ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రేషన్ కార్డు లేకపోయినప్పటికీ పేదవారు, బహు పేదవారి కేటగిరీ కింద మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. త్వరలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందన్నారు. రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు పొందేందుకు అర్హులవుతారని వెల్లడించారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలన్నారు. అప్పుడే స్థానిక పరిస్థితులపై పట్టు కలిగి ఉంటారన్నారు. సాధ్యమైనంత త్వరగా వారు పని చేస్తున్న గ్రామంలోనే ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల అజమాయిషీ ఉండాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో పెన్షన్కు అర్హులైన వికలాంగులను గుర్తించాలన్నారు. అనర్హులకు ఎవరికీ పెన్షన్ ఇచ్చేది లేదని స్పష్టం చేశారు.

## 2028 ఎన్నికల్లో భాజపా అధికారంలోకి...



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీదనుంచి పొయ్యిలో పడ్డట్లయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. యూఎస్ కు చెందిన 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భాజపా' ఎన్ఆర్ఐ నేతలతో ఆయన దృశ్యమాధ్యమం ద్వారా సమావేశమయ్యారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రాష్ట్రంలో సీఎం హామీలకు విలువ లేకుండా పోయిందన్నారు. దక్షిణాదికి అన్యాయం పేరుతో ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని, మీడియా ప్రచారం తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. భారాస పనైపోయిందని, ఆ పార్టీలో క్యాడర్ లేరన్నారు. ఆ పార్టీలో కొంతమంది నేతలు అవకాశవా రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# గంధం మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని హెచ్ఎంటి మెయిన్ రోడ్డు దర్గాలో సయ్యద్ ఖాజా భాయ్ ఆధ్వర్యంలో జరిగిన గంధం మహోత్సవం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. అనంతరం దర్గాను దర్శించుకుని ప్రత్యేక పార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇబ్రహీం సయ్యద్ కాజా బాయ్ మహమ్మద్ ఇబ్రహీం మహమ్మద్ ఇస్మాయిల్ మహమ్మద్ ఖాజా మియా షాకీర్ మహమ్మద్ షరీఫ్ లక్ష్మీనారాయణ సయ్యద్ ఇమ్రాన్ మహమ్మద్ అలీ నవాజ్ ముంతాజ్ గౌస్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కాపర్తి దేవాదాయ భూముల ఆక్రమణ ఆపాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: నవంబర్:04



నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామ శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ భూములను మరియు ప్రభుత్వ భూములను 80 ఎకరాలు దేవాదాయ భూమి , 20 ఎకరాలు ప్రభుత్వ భూమికి తక్షణమే సరిహద్దులు నిర్ణయించి ఇట్టి భూములను కాపాడాలని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్న సంబంధిత అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఈరోజు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ పొట్లపల్లి చిన్న స్వామి గౌడ్ ,బిజెపి మండల అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ ,బీఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల యాదగిరి, మాజీ వార్డ్ మెంబర్ ఏర్పుల దామోదర్, ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు ఏర్పుల రాకేష్ మాదిగ, గ్రామ యువ నాయకులు పొట్లపల్లి మహేష్ , మద్రి హరీష్ రెడ్డి, గ్రామ ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎంమండల మహాసభలను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్: 04



ఈనెల 16 న నిడమనూరులోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే సిపిఎం పార్టీ 8వ మండల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు కోరారు. సోమవారం నిడమనూరులో కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలో ప్రజా సమస్యలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారంటీలను సక్రమంగా అమలు చేయాలని.. లేకుంటే ప్రజా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని వారన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో నిర్వహించే ఇందిరమ్మ కమిటీలలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొండేటి సామంతు,తోటపల్లి బాల నారాయణ, వింజమూరు శివ, వింజమూరి పుల్లయ్య,కొండేటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా అండర్ 19 కబడ్డీ జట్టుకు కెప్టెన్ గా ఆర్ సంపత్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్ :04



ఈనెల మూడు నాలుగు ఐదు తేదీల్లో మహబూబ్నగర్ జిల్లా రాష్ట్రస్థాయి అండర్ 19 కబడ్డీ నల్లగొండపోటీల్లో జిల్లాలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు విద్యార్థి నల్గొండలో ఎస్ ఆర్ జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు కోచ్ ఆవుల చంద్రశేఖర్ యాదవ్ అభినందించారు

# శివంపేటలో తాజా మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 04:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో సోమవారం తాజా మాజీ సర్పంచ్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బిల్లులను చెలించల్లని డిమాండ్ చేస్తూ నేడు చలో సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి తాజా మాజీ సర్పంచులు పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు తెల్లవారుజామునే ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్టులను తాజా మాజీ సర్పంచులు ఖండించారు.

# ఉద్యమకారుల లక్ష్యం ఆత్మగౌరవం సంక్షేమం

సంగిశెట్టి క్రిస్టఫర్ భువనగిరి నవంబర్ 4 ప్రజా గొంతుక ప్రతినిధి.



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారుల లక్ష్యం ఆత్మగౌరవం సంక్షేమము. అని యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.మలిదశ.ఉద్యమకారులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ అన్నారు ఉద్యమకారులకు కనీసం గుర్తింపు లేకుండా పోయిందని ని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా సంఘాలకు అతీతంగా ఏ పార్టీలో ఉన్న అందరి లక్ష్యం ఉద్యమకారుల ఐక్యత ని వారన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి వారికి న్యాయం చేయాలని వారి డిమాండ్ చేశారు ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో . పిట్టల విజయలక్ష్మి కొత్త రామచందర్ గంగదారి సత్తయ్య పబ్బు. లక్ష్మయ్య. బైరు సైదులు. మంట్టి. లింగయ్య జోగు యాదయ్య. నల్లబోలు వెంకటేశం. మొగిలి పాక నరసింహ. తదితరులు పాల్గొన్నారు.

# నూతన షాప్ ను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పెద్ద కొండూరు గ్రామంలో నూతనంగా ధనలక్ష్మి సీడ్ మరియు పెస్టిసైడ్ షాప్ ని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ రైతులకు న్యాయమైన సరసమైన ధరలకు విత్తనాలు అమ్మాలని షాప్ యజమానికి కొంతం సంజీవరెడ్డికి సూచన చేయడం జరిగింది. అన్ని రకాల మందులు విత్తనాలు సరఫరా చేస్తామని షాప్ యజమాని సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాయితి రమేష్ గౌడ్ బద్దం పాండు రెడ్డి జక్కిడి రాంరెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్లు దుర్క కృష్ణ బోరం నర్సిరెడ్డి గుండెబోయిన రూపమ్మ మల్లేశం రైతులు కొమురెల్లి ప్రతాప్ రెడ్డి గూడూరు బాల్ రెడ్డి జంగారెడ్డి మోర నగేష్ భూపాల్ రెడ్డి కిష్టయ్య గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగులకుంట సుందరీకరణ పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడిపల్లి రోడ్డులో ఉన్ననాగులకుంటని సుందరి కరుణంగా ఏర్పాటు చేసేందుకు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సోమవారం రోజు పనులు చేపట్టడం జరిగినది. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు నాగులకుంటని సందర్శించి పనులు పరిశీలించారు.పట్టణ ప్రజలు సేదతీరనికి రోడ్డు పక్కన ఫుట్పాత్ ఏర్పాటు చేసి పచ్చదనాన్ని పెంచిప్రయాణికులకు అనుగుణంగా సేద తీరేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎండి బాబా షరీఫ్,ఉబ్బు వెంకటయ్య, నాయకులు బొబ్బిల్ల మురళి, షాదిఖాన చైర్మన్ ఎండి ఖలీల్, చిలువేరు శ్రీశైలం వీరమల్ల యాదయ్య, ఇంజనీరింగ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుల మార్పిడి చేస్తే అధికారుల పై క్రిమినల్ కేసులు పెడతాం



ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ నవంబర్ 4

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మదారి కుర్వ ఎస్సీ కులస్థులు స్థానిక ఎం ఆర్ ఓ కార్యాలయంలో తిరుపతయ్య కు వినతీ పత్రం తోపాటు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయం కీ పంపించిన ప్రతులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ కూడా పత్రులు అందజేసి 1950 రాజ్యాంగంలోని రాజపత్రంలో కూడా గుర్తించబడినప్పటికి ఇప్పటివరకు కులధ్రువీకరణ పత్రాలు పొందని ఏకైక కులము మదారి మదాసికురువ కులము తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠత్మకంగా తీసుకున్న కుల గణన కార్యక్రమం లో కుర్వ. మదారి మదసి కుర్వ కులస్తులను ఇతర కులాల్లో చేరిస్తే అట్టి ఉద్యోగిపై చట్టపరంగా సెక్షన్ 167.169.ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అని మదారి కుర్వ సంగం నాయకులు కృష్ణ అన్నారు ఈ కార్యక్రమం లోమదారి కుర్వ కులస్థులు బేడి గోపాల్. రాములు. తిరుపతయ్య. శ్రీను తదితరులు పాల్గోన్నారు


# మెదక్ జిల్లా తూప్రాన్ లో సిపిఐ ఎం 15 వ మహాసభ.

సిపిఐఎం జిల్లా కార్యవర్గ సభ్యునిగా రెండోసారి ఎన్నికైన ఏ. మహేందర్ రెడ్డి. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 04:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, చెంది గ్రామానికి చెందిన ఏ.మహేందర్ రెడ్డి రెండవసారిగా జిల్లా సిపిఐఎం కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక కావడం ఆయన అభిమానులు, సిపిఐఎం పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు,మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల కోసం అనునిత్యం, పోరాటం చేసే యువ నాయకునిగా, మచ్చలేని మనిషిగా, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా, అతి చిన్న వయసులోనే పేరు అఖ్యాతలు పొందిన యువ నాయకుడిగా మహేందర్ రెడ్డి జిల్లావ్యాప్తంగా తనకంటూ పేరు సంపాదించుకున్నాడు. తనపై నమ్మకంతో తనకిచ్చినటువంటి ఈ పదవిని కార్మికుల శ్రేయస్సు కోసం, సంక్షేమం కోసం, అహర్నిశలు కృషి చేస్తానని పత్రికా ప్రకటనలో తెలిపారు.

## ఆర్టీసీ బస్సు చార్జీలు తగ్గింపు: మెదక్ ఎండి.



శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 04:

కార్తీక మాసం పురస్కరించుకొని పుణ్యక్షేత్రాల దర్శనానికి, విహారయాత్రలకు, వివాహాది అద్దె ప్రతిపాదకన ఆర్టీసీ బస్సు చార్జీలు తగ్గించినట్లు మీద ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత రేట్లను పోలిస్తే పల్లె వెలుగు బస్సు 11 రూపాయలు,ఎక్స్ప్రెస్ బస్సుకు ఏడు రూపాయలు, డీలక్స్ బస్సు కు 8 రూపాయలు, సూపర్ లగ్జరీ బస్సుకు 6 రూపాయల చొప్పున తగ్గించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# డబల్ రోడ్డు పనులు ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

బోనకల్ నుండి ఆలపాడు రాయన్నపేట నుండి వంగవీడు మీదుగా మధిరకు డబల్ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి పి సి సి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు మండల బీసీ సెల్ అధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ కందుల పాపారావు బండి వెంకటేశ్వర్లు మరీదు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా వెలసిన సెటిర్ ను తొలగించాలి - ఎంసిపిఐ(యు),ఎన్సీపీ పార్టీల డిమాండ్

బెల్లంపల్లి పట్టణం : ప్రజాగొంతుక న్యూస్, నవంబర్ 4




బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ,సింగరేణి భూములను యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారని, సింగరేణి ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న స్థలాన్ని ఆక్రమించుకొని సెటర్ ఏర్పాటు చేసిన వ్యక్తిపై,వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,ఎన్సీపీ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ మంచిర్యాల కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ సింగరేణి భూములను కొంతమంది అధికారులు అండదండలతో కబ్జా చేస్తున్నప్పటికీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు,గత నాలుగు ,ఐదు రోజుల క్రితం బెల్లంపల్లి సింగరేణి ఫంక్షన్ హాల్ పక్కన గల కాళీ స్థలంలో గుర్తు తెలియని వ్యక్తి పెద్ద సెటర్ ను వేసి స్థలాన్ని రాత్రికి రాత్రే కబ్జా చేశారు అని తెలిపారు ,ఈ విషయాన్ని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, చైర్మన్ మరియు సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు దానిని తొలగించలేదని,ఇందులో అధికార పార్టీ నాయకుల అండదండలతో పాటు అధికారుల హస్తం ఉందని ప్రజలు భావిస్తున్నారని, దీనివల్ల నీతి నిజాయితీగా పనిచేసే అధికారులకు చెడ్డ పేరు వస్తుందని,సామాజిక మాధ్యమాలలో, పేపర్లలో వార్తలు వచ్చినా మున్సిపల్ కమిషనర్ కాని చైర్మన్ గాని ఇతర అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని వెంటనే ఈ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆ సెటర్ ను తొలగించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

# పోస్టుమార్టానికి వైద్యుల ఏర్పాట్లు బతికే ఉన్నానంటూ యువకుడి కేకలు!

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




షాక్ అయిన వైద్యులు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఘటనరోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు. చికిత్స పొందుతూ మృతి చెందినట్టు వైద్యుల ప్రకటన. పోస్టుమార్టం కోసం స్ట్రెచర్‌పై తీసుకెళ్తుండగా కదలికఆపై బతికే ఉన్నానంటూ కేకలువిచారణకు ఆదేశించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చనిపోయాడని భావించిన వైద్యులు పోస్టుమార్టంకు సిద్ధపడగా అతడి కేకలతో ఉలిక్కిపడ్డారు. మళ్లీ ఎమర్జెన్సీ వార్డుకు తరలించి చికిత్స ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ మెడికల్ కాలేజీలో జరిగిందీ ఘటన. గోట్కా గ్రామానికి చెందిన షగుణ్‌శర్మ బుధవారం రాత్రి తన సోదరుడితో కలిసి బైక్‌పై ఖతౌలీ వైపు వెళ్తుండగా ఓ వాహనం వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. షగుణ్‌శర్మ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం మీరట్ మెడికల్ కాలేజీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారు. అనంతరం పోస్టుమార్టం కోసం ఏర్పాట్లు చేశారు. స్ట్రెచర్‌పై మార్చురీకి తరలిస్తున్న సమయంలో 'సార్.నేను బతికే ఉన్నా' అని షగుణ్ కేక వేయడంతో వైద్యులు షాకయ్యారు. వెంటనే అతడిని మళ్లీ ఎమర్జెన్సీ వార్డుకు తరలించి చికిత్స ప్రారంభించారు. కాగా, ఈ ఘటనపై కళాశాల ప్రిన్సిపాల్ విచారణకు ఆదేశించారు.

# అక్రమ గ్రావెల్ తోలకాలను అరికట్టాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామ శివారులో ములకపాడు పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న భారీ కట్టడాలకు అక్రమ గ్రావెల్ తోలకాలను అరికట్టాలని ఏవిఎస్పి భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు మల్లు దొర మండల అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా రెవెన్యూ పంచాయతీ ఈ గ్రావెల్ తోలకాలకి అక్రమ అనుమతులు ఇస్తున్నట్లుగా ఆరోపించారు. ఇటువంటి వాటిపై చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేసిన అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. అదేవిధంగా గత పది, పదిహేను రోజుల నుంచి ఏకధాటిగా పగలు రాత్రి తేడా లేకుండా బహిరంగంగానే మట్టి తోలకాలు చేపడుతున్న భారీ కట్టడాల యజమానులపై ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని, అదే నిరుపేద మధ్యతరగతి వారు ఎవరైన ఒకటి రెండు ట్రక్కుల గ్రావెల్ తోలకాలు చేపడితే అట్టి వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తారని మరి ఇప్పుడు ఎందుకు ఆ చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా కొన్ని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైన, లక్ష్మీనగర శివారు ప్రాంతంలోని రోడ్డుకి ఇరువైపులా ఆర్ అండ్ బి కి సంబంధించిన భూములు కొందరు ఆక్రమించి వ్యాపారాలు చేసుకుంటున్నారని, ఇటువంటి వాటిపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అక్రమ డిప్యూటేషన్లను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్: 04




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక హాలియా డిప్యూటీ తహసిల్దారు రఘు కి మరియు ఆర్ఐకి వినతిడివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి జగదీష్ కోరే రమేష్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను అవసరం ఉన్న పాఠశాలను కాదని చెప్పి అక్కడ విద్యార్థులు ఉన్న తమ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అక్రమ డిప్యూటేషన్లకు నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో ఇష్టానుసారంగా డిప్యూటేషన్లు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కారణం అవుతున్నారని. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు విద్యను కోల్పోయే ప్రమాదంలో పడి సబ్జెక్టు సంబంధించిన టీచర్లు లేక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేసే ప్రమాదం ఉందని తమరి దృష్టికి తీసుకు వస్తున్నాం అదే విధంగా నల్లగొండ జిల్లా లో కోంత మంది ఉపాధ్యాయులు ప్రభుత్వం చేసిన బదీలీలలో స్పౌజ్ లేకున్నా ప్రభుత్వ విద్యాశాఖ అధికారులను మరియు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన వారంరోజుల్లోనే తిరిగి వారికి పోస్టింగ్ ఇచ్చిన నల్లగోండ జిల్లా డీఈవో పై సమగ్ర విచారణ జరపాలని అన్నారు. ఈ కార్యక్రమం లో హాలియా ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు గోపి, శివరాం, వరప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజా వైద్య ఆరోగ్యం పై నూతన పాలసీని అమలు చేస్తున్నాం.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా.

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి) నర్సాపూర్:




నర్సాపూర్ లో త్వరలో ఐసీయూ, ఎన్ డి సి, అత్యవసర వైద్యశాఖ, ట్రామా కేంద్రాల ఏర్పాటు ఐదు బెడ్లతో డయాలసిస్ కేంద్రం ఈరోజు నుంచి సేవలందిస్తుంది,నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి 5 పడకల సామర్థ్యంతో రూ. 50.00 లక్షల రూపాయల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొనీ, ప్రారంభించారు,నూతన డయాలసిస్ సెంటర్ 22 మంది డయాలసిస్ రోగులకు నేటి నుంచి లబ్ధి చేకూరనుంది,ఏరియా హాస్పిటల్, నర్సాపూర్ - 5 పడకల కెపాసిటీతో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవం,నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి పరిధిలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మరియు 1 కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నర్సాపూర్ పట్టణం మధ్యలో ఉంది, ఇందులో కౌడిపల్లి మొత్తం కలిపి సుమారు 2 లక్షల మంది జనాభా ఉన్నారు,ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మెదక్ జిల్లా మెదక్ జిల్లా ఆసుపత్రిలో సుమారు 100 మందికి పైగా డయాలసిస్ రోగులు చికిత్స పొందుతున్నారని. 100 మందిలో, 22 మంది డయాలసిస్ రోగులు నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన వారిగా వివరించారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి మొత్తం రోగులు: 22 మంది రోగులు నర్సాపూర్-7, కౌడిపల్లి-5, కుల్చారం మండలం - 10 రోగులు ఉన్నట్లు పేర్కొన్నారు వారానికి 3 సార్లు : 14 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లుగా వివరించారు. ఈ 22 మంది డయాలసిస్ రోగులే కాకుండా సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా, నిమ్స్, హైదరాబాద్, మల్లారెడ్డి ఆసుపత్రుల్లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరికొందరు రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. నర్సాపూర్ ప్రాంతానికి త్వరలో ఐసీయూ ఎన్డీసీ ట్రామా అత్యవసర శాఖ లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వం వైద్య ఆరోగ్యం పై నూతన పాలసీని అమలు చేస్తామన్నారు. మహమ్మద్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు, అనంతరం కౌడిపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు స్థిరమైన లక్ష్యం ఉండాలని విద్యార్థులకు సూచించారు.

# నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ జిల్లా వ్యాప్తంగా 40 కిట్ల పంపిణీ.

అధికారులు సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించే సమయంలో అనుమానం ఉన్న వ్యక్తులనునార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ ద్వారా పరిశీలించాలని సూచించారు. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్

ప్రజా గొంతుకగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):



జిల్లా వ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పార్ట్స్ ఏరియాలలో తనిఖీలు నిర్వహించినప్పుడు తప్పకుండా వీటిని ఉపయోగించాలి,డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే మన ప్రధాన లక్ష్యం,మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత. డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాంపిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలి,మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు మాట్లాడుతూ.. నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ జిల్లా వ్యాప్తంగా 40 కిట్లను ఈ రోజు పంపిణీ చేయడం జరిగింది. జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించే సమయంలో అనుమానం ఉన్న వ్యక్తులను నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ ద్వారా పరిశీలించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పోర్ట్స్ ఏరియాలలో తనిఖీలు నిర్వహించినప్పుడు తప్పకుండా వీటిని ఉపయోగించాలి. డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే మన ప్రధాన లక్ష్యం మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత. డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం.అలాగే పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంత మంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో, పట్టణాలలో యువతి యువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు మరియు గురువుల చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మారకద్రవ్యాల విషయములో ఎంత పెద్ద వారు ఉన్న ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ సిఐ శ్రీ. మధు సూదన్ గౌడ్ గారు కానిస్టేబుల్ నాగరాజు గారు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు మర్చిపోయారా?

బొంతు రాంబాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్




వారం రోజుల క్రితం ప్రత్తి కొనుగోళ్లు ప్రారంభం చేసి అట్టహాసంగా పత్రిక ప్రకటనలు ప్రచారం నిర్వహించుకుని నేటి వరకు ఒక్క రైతు నుండి కూడా ప్రత్తి కొనుగోలు చేయకపోవడం ఏమిటని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతి కొనుగోళ్లకు కావాల్సిన ఏర్పాట్లు కొనుగోలు చేయాల్సిన బయ్యర్లు ఎవరు ఇంతవరకు సిద్ధంగా లేరు అని మధిర మండలంలోని పత్తి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు నష్టపోయిన రైతుల దిగుబడి తగ్గిపోయింది అరకొర పండిన పంటలను తక్కువ రేట్లకే దళారీలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. ప్రతి మద్దతు ధర 15 వేల రూపాయలు ఉంటే రైతుకు గిట్టుబాటు అవుతుంది కానీ ప్రభుత్వం 7521/? క్వింటాలకు ప్రకటించింది కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. ప్రభుత్వం నూతన విధానాలను ప్రకటించి తేమ శాతాన్ని షరతులు విధించి రైతులకు ఇబ్బందులు కలిగించడం సరైనది కాదు అని ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోళ్లకు కావాల్సిన ఏర్పాట్లను అధికారులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మందా సైదులు పాపినేని రామ నరసయ్య శీలం నరసింహారావు పడకంటి మురళి తేలపోలు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి .మంద అశోక్



కార్తీక మాసం తొలి సోమవారన్నిపురస్కరించుకుని కల్లూరు మండలం కల్లూరు క్రాస్ రోడ్ లోని వీరభద్ర స్వామి దేవాలయాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మంత్రిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు మరియు తదితర నాయకులు ఉన్నారు.

# లండన్ బయలుదేరిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఒక మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారు.అచ్చంపేట నుండి మొదలుకొని మన్ననూరు, ఈగల పెంట, కర్నూల్, శ్రీశైలం వరకు విస్తరించి ఉంది ఈ నల్లమల్ల అటవీ ప్రాంతం. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలోనే అత్యంత వైశాల్యం కలిగిన దట్టమైన అడవి ప్రాంతంలో కొండలు, లోయలు, ఎత్తైన చెట్లు ఇక్కడ దర్శనమిస్తాయి. ఈ నల్లమల్ల అడవి ప్రాంతం సుమారు 9500 చదరపు అడుగులు, 3000 వేల చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. అతిపెద్ద వైశాల్యం కలిగిన ఈ ప్రాంతాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని గతంలోనే కొల్లాపూర్ నుండి గెలుపొందిన జూపల్లి కృష్ణారావుకు రేవంత్ రెడ్డి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, ప్రోబీటేషన్, టూరిజం, కల్చరర్స్ కు సంబంధించిన మంత్రి పదవి అప్పగించాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు సోమవారం మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో సుమారు 10 మంది ఎమ్మెల్యేలతో పాటు పర్యాటక రంగానికి సంబంధించిన ఉన్నత స్థాయి అధికారులు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి లండన్ కు బయలుదేరారు. లండన్ బయలుదేరిన వారిలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిలతో పాటు మరికొంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారు.నల్లమల్ల ప్రాంతం మొత్తం విశాలమైన దట్టమైన అడవి ప్రాంతం కావడంతో ఆ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఒక పెద్ద పర్యాటక ప్రాంతంగా చేయాలి అనే ఒక గొప్ప సంకల్పం, అదే విధంగా హైదరాబాద్ నగరంలోని మురికి దుర్వాసనతో కనిపించే మూసీ నదిని కూడా ప్రక్షాళన చేసి సర్వాంగ సుందరంగా చూడాలనే సంకల్పంతో మంత్రి జూపల్లితో పాటు రాష్ట్రంలోని సుమారు పదిమంది ఎమ్మెల్యేలు లండన్ కు బయలుదేరారు. ఈ నెల 5 నుండి 7 వ తేదీ వరకు లండన్ లో జరగనున్న ప్రపంచ పర్యాటక ప్రదర్శన కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు పాల్గొని క్షుణ్ణంగా పరిశీలించి ఒక అంచనాకు రానున్నట్లు తెలుస్తుంది. సోమవారం ఉదయం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ లండన్ కు బయలుదేరుతుండడంతో స్థానిక నేతలు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకి ఘనంగా స్వాగతం పలికి సాగనంపారు. మళ్ళీ ఈ నెల 9న సాయంత్రం లేదా 10వ తేదీన తిరిగి హైదరాబాద్ కు చేరుకోనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు శుభాకాంక్షలుతెలిపిన కొడకంచిశ్రీనివాస్ గౌడ్.



శివంపేట ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 04 :

మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసినటువంటి చిలుముల సుహాసిని రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ, మాజీ ఎంపీటీసీ జంగం విజయవెంకటేష్,బసంపల్లి శ్రీనివాస్, మంతురి రమేష్ గౌడ్,కొడకంచి గణేష్ గౌడ్,సూర్యం చౌహన్,గేంసింగ్ నాయక్, ముద్దగాళ్ల నర్సింలు, హమీద్, కే సత్యనారాయణ,ఆచారి, రాములు, పోచం, గౌస్,రాజు నాయక్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసినజిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.






ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలంలోని మహితాపూర్ మరియు రామాజీపేట్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ ఎమ్మార్వో ఖయ్యూం మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చిలుముల సువాసిన్ రెడ్డిని సన్మానించిన బండారి గంగాధర్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 04 :

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారాన్ని పదవిని చేపట్టిన చిలుముల సువాసిని రెడ్డికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవ రత్న అవార్డు గ్రహీత, బీసీ నాయకులు బండారి గంగాధర్ పూల బొకేలతో శాలువతో సన్మానం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాపూర్ కిషన్ నాయక్, గొల్లపల్లి పెద్ద నరసన్న తదితరులు కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. భవిష్యత్తు రోజుల్లో ఎన్నో ఉన్నతమైన పదవులను పొంది జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని చిలుముల సుహాసిని రెడ్డిని కోరడం జరిగింది.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన.



జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.
ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):

సోమవారంరోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

మధిర మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో సన్న రకం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగే వరి కొనుగోలు కేంద్రాన్ని దర్శిశాంతి( ఐకేపీ వి ఓ) ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మాజీ సర్పంచ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు నిడమానూరు వంశీకృష్ణ వంగవీడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుళ శ్రీనివాస్ రెడ్డి ఐలూరి సత్యనారాయణరెడ్డి ఐలూరి జనార్ధన్ రెడ్డి, బండి వెంకటేశ్వర్లు (వంగవీడు మాజీ సర్పంచ్ ) ఓబుల లక్ష్మారెడ్డి సిద్ధిపోగు ప్రసాద్ ఏసుపోగు ప్రభాకర్. దర్శి కృష్ణ భూక్య సక్రు పస్తం చిరంజీవి ఓబుల మురళీకృష్ణారెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ నియామకం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ (2024-26) రెండు సంవత్సరాలకు గాను సభ్యత్వ నమోదు కోసం 16 మంది సీనియర్ కార్యకర్తలతో నిజామాబాద్ పార్లమెంట్ అడ్ హాక్ కమిటీని ఆదివారం నియమించారు.జగిత్యాల నియోజకవర్గ అడ్ హాక్ కమిటీ సభ్యులుగా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన రైతుబిడ్డ,సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు సోమ నారాయణరెడ్డి తో పాటు జగిత్యాల పట్టణానికి చెందిన కొండ శ్రీధర్ లను నియమించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే మున్సిపల్,స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ పట్టణానికి చెందిన పాత్రికేయులు చింతకుంట సాయికుమార్ వాళ్ల తండ్రి చింతకుంట గంగారం, మైనార్టీ నాయకులు రావుఫ్ భార్య ఫర్ హీన బేగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం పరామర్శించారు.

# సమాజాన్ని విద్యాపరంగా చైతన్య పరచడంలో గ్రంథాలయాల పాత్ర కీలకం.

**ఆ దిశగా గ్రంథాలయాలను ముందుకు తీసుకెళ్లింది పాత్రికేయుల ప్రపంచం.**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ.**

**ప్రజా గొంతుకన్యూస్ (మెదక్ ప్రతినిధి):**









సోమవారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ, నూతన గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, నరసాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవులు రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయ గౌడ్, డి పి సి కార్యదర్శి సుప్రభాత రావు, సంబంధిత అధికారులతో, కలిసి మంత్రివర్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు,ముందుగా గ్రంథాలయ చైర్మన్గా చిలుముల సుహాసిని రెడ్డి మంత్రివర్యులు సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. పుష్పగుచ్చాలతో శాలువాలతో మంత్రివర్యులు శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన చిలుముల సుహాసిని రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ నూతనంగా గ్రంథాలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చిలుముల సుహాసిని రెడ్డి వారికి మంత్రివర్యులు శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు విద్యావంతులు కావడానికి విద్యావంతమైన సమాజానికి ప్రధాన పాత్ర పోషించేది లైబ్రరీ లేనని చెప్పారు.మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఒక పుస్తకం తోనే సమాజ మార్పు సంతరించుకుంటుందని చెప్పారు ప్రతి వ్యక్తి అమ్మాయిలే గాని అబ్బాయిలు గాని, జీవితంలో మిమ్మల్ని ముందుకు నడిపేది ఒక పుస్తకం మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. ఈనాటి సమాజంలో సెల్ఫోన్లకు బానిసలు అయ్యి పుస్తకాలు చదివేవారు కనపడటం లేదని, ప్రతి ఒక్కరూ లైబ్రరీకి వెళ్లి ఒక మంచి పుస్తకం చదివి విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ రోజుల్లో మన పిల్లలను విద్యావంతులు అవడం ఎంత ముఖ్యమో సంస్కారవంతులు అవ్వడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు సంస్కారం లేని విద్య గుడ్డివిద్యానని సమాజంలో సంస్కారం పెద్ద పాత్ర పోషిస్తుందని అనే భావన కలగాలన్నారు. మన పిల్లల్లో బాలురకు సమానంగా బాలికలు విద్యలో ముందుంటున్నారని విద్యావంతులు విద్యాధికులు అవుతున్నారే గాని సంస్కారవంతులు కాలేకపోతున్నారనే భావన నాలో భావోద్వేగాన్ని రేకత్తిస్తుందని చెప్పారు. లక్ష్మీదేవి సరస్వతి దేవిని ఫాలో కావలె తప్ప సరస్వతి దేవి ఎప్పుడు కూడా లక్ష్మీదేవిని ఫాలో కాలేదని మన సమాజంలో ప్రతి ఒక్కరూ సరస్వతీ పుత్రుడు కావాలనదే నా తపన అని లైబ్రరీలో చదివే పిల్లలను ప్రశ్నించినప్పుడు ఉన్నత చదువులు చదువుతున్నాం ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ బి ఫార్మసీ, ఎం ఫార్మసీ ప్రిపేర్ అవుతున్నామని చెప్పడం చాలా సంతోషం అన్నారు. రాజకీయం అంటే ప్రజలు సర్వం సేవ జవాబుదారీతనం మన పూర్వీకులు మనకు మనకు అందించిన మేరకు ఈ రకంగా ఆదర్శవంతులు కావాలి అని అన్నారు.రాజకీయాలు అంటే ఓట్లు ఎన్నికలు కొనుగోలు కాదని రాజకీయ అంటే నా భవిష్యత్తు నా కుటుంబం నా పిల్లల భవిష్యత్తు రాబోవు ఐదు సంవత్సరాల్లో ఎలా ఉండబోతుందని ఆలోచన శక్తి మనకు ఉండాలంటే సమాజ స్ఫూర్తి ఉండాలని సమాజ స్ఫూర్తి ఉండాలంటే సంస్కృతి లో మార్పు ఉండాలని తల్లిదండ్రులు పునరాలోచన రావాలన్నారు. అలాంటి మార్పుకు పునాది పుస్తకం అని చెప్పారు. సి ఎస్ ఆర్ ఫండ్ కింద రకరకాల పుస్తకాలు తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ మన లైఫ్ లైబ్రరీలో చదువుకోవడానికి ఉంచుతున్నామన్నారు మన లైబ్రరీని మన సరస్వతీ మాత అని గౌరవించాలన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఒక పుస్తకం తోనే సమాజ మార్పు సంతరించుకుంటుందని చెప్పారు మన చరిత్ర మన త్యాగజనుల చరిత్ర మన పిల్లలకుతెలియపరచాలన్నారు ఐదు శాతం లిటరసీ అంటే ఏ పరిస్థితుల్లో ఉన్నాం అనే విషయాన్ని కొస్తే, ఈ అంశంలోమార్పు సత్తరించుకోవాలన్నారు.ధర్మం, న్యాయం, తిరుగుబాటు చేసే శక్తి ఉండే మనలో ఆనాటి రాచరిక వ్యవస్థ ఏ రాజైన ఎవరైనా ప్రజాస్వామ్య ప్రజలను గొంతు నొక్కే పరిస్థితి చేస్తే కచ్చితంగా సమాజంలో తిరుగుబాటు బయటికి వస్తుంది అని చెప్పారు. లైబ్రరీ మూమెంట్ జర్నలిస్టు ప్రధాన పాత్ర పోషించారు అని అన్నారు. 77 స్వతంత్ర ఉద్యమంలో మన తెలంగాణ ఉద్యమం ప్రాంత ప్రీతి, భాషా ప్రీతి, దేశ ప్రీతి సిద్ధాంత రూపంలో మార్చుకుని సమాజాన్ని ముందుకు నడిపించేది 10% ధర్మాన్ని 10% విప్లవాన్ని 10% తిరుగుబాటుతనాన్ని సమాజ నిర్మాణంలో ముఖ్యపాత్ర కూడా 10%. ప్రస్తుత సమాజంలో 10% అనేది తగ్గుతుందని ఆందోళన ఎందుకంటే మనలో స్వార్థం పెరుగుతుంది సమాజంలో అవసరాలు మారుతున్న ఆలోచన విధానం సమాజ మార్పులు భావజాలాలు సభవాన్ని సమాజాన్ని ప్రభావితం చేస్తాయన్నారు,గత 250 సంవత్సరాల క్రితం ప్రపంచ చరిత్రలో రకరకాల సిద్ధాంతాలు రాజకీయ వ్యవస్థ ఉన్నప్పుడు సిద్ధాంతాలకు రూపకల్పన చేసిన 250 సంవత్సరాలు లైబ్రరీ మూమెంట్ చాలా గొప్ప ప్రధాన పాత్రగా మిగిలిపోతాయన్నారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన శిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ పరాయి పీడనలో భారతదేశం మగ్గుతున్నప్పుడు ఆనాటి మేధావి వర్గం ప్రజలను విద్యావంతులు చేసినప్పుడే వారి వారి హక్కులు సమస్యలు తెలుసుకోగలుగుతారని ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో విద్య యొక్క చాలా ప్రాముఖ్యత ఉందని అర్థం చేసుకొని మేధావులు గ్రంథాలయం పేరిట విరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం ప్రజలను చైతన్యం చేసి దేశభక్తిని పెంపొందించి స్వతంత్రచ్చను స్వాతంత్ర కాంక్షను పోరాడే శక్తిని పోరాటపడి నింపారని చెప్పారు,గ్రంథాలయాలు ప్రాముఖ్యత పెరిగిందని సమాజంలో విద్యావంతమైన వారు భవిష్యత్తుకు ముందుకు వెళ్లే ప్రక్రియలో భాగంగా యువకులు, మహిళలు ఈ గ్రంథాలయాలో చదివే పుస్తకాల వలన చాలా లాభం జరిగిందని పేర్కొన్నారు. గ్రంథాలయాల అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు,స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ యువత బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని శాసనసభ్యులు తెలిపారు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మంత్రివర్యులు సలహాలు సూచనలతో ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యకర్తలు అందరు క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలి

డాక్టర్ వెన్న ఈశ్వరప్ప
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



ఈరోజు వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దోమ మండలంలో మోత్కూర్ మరియు దాదాపూర్ గ్రామాలలో సభ్యత్వ నమోదు చేయాలని అలాగే తమ రిఫరల్ ద్వారా వందమందిని చేసిన వారు క్రియాశీల సభ్యత్వం ఎలా తీసుకోవాలో వాళ్లకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప,మరియు జిల్లా ఇన్చార్జి భాను ప్రకాష్,పరిగి అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్, దోమ మండల అధ్యక్షులు అనంతయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు , బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మహేష్ మరియు నరసింహులు , ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గోవర్ధన్ , సీనియర్ నాయకులు దోమ నర్సిములు, చెంద్రలింగం ,మరియు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు...

# బీఆర్ఎస్, బీజేపీకి విలువల్లేవు

కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని తట్టుకోలేకపోతున్నయ్
కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ప్రజాస్వామ్య విలువలకు బీజేపీ, బీఆర్ఎస్‌లు తిలోదకాలు ఇచ్చేశాయని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ అన్నారు. జూన్‌లో సీఎం మారుతారన్న బీజేపీ నేతల వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని ఆ రెండు పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని, ఆ పార్టీలకు విలువలు లేవని మంత్రి సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందా అని ఎదురుచూస్తున్నాయన్నారు. "ఎన్నికల్లో గెలిస్తే పీఠం ఎక్కడం, ఓడిపోతే బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను పోషించడం పార్టీల విధి. కానీ, బీజేపీ మూడో మార్గాన్ని ఎంచుకుంది. కుట్రపూరితంగా వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చేసింది. బీజేపీయేతర రాష్ట్రాల్లో పార్టీలను ఏమార్చి తన పబ్బం గడుపుకుంటున్నది. కానీ, తెలంగాణలో అలాంటి పప్పులు ఉడకవు" అని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయాక బీఆర్ఎస్ దిక్కుతోచని స్థితిలో కూరుకుపోయిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార పీఠం ఎక్కిన రెండో రోజు నుంచే ఆ పార్టీ నేతలు విషం చిమ్మడం ప్రారంభించారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలది అధికార దాహమని, ఎన్నికల్లో ఓడిపోయి ప్రభుత్వం చేజారిన తరవాత ఒక్కక్షణం కూడా ఆగలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చిన పాపం గత ప్రభుత్వానిది కాదా? అని నిలదీశారు. బీఆర్ఎస్ సృష్టించిన ఆర్థిక సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు తమ ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికను అనుసరిస్తోందని చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన

పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బి సంజయ్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా సోమవారం తెలుగుదేశం. మందమరి పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బి సంజయ్ కుమార్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని.ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఎవ్వరైనా 100 రూపాయలు కట్టి సభ్యత్వం నమోదు చేసుకుంటే రెండు సంవత్సరాల లోపు. నమోదుదారునికి ఏదైనా ప్రమాదం జరుగుతే 5 లక్షల రూపాయలతో పాటు సహజ మరణం పొందితే పదివేల రూపాయలు మట్టి ఖర్చులకోసం పార్టీ ఇస్తూ అలాగేఎవరైనా తల్లిదండ్రులు కోల్పోతే అనాథ పిల్లలను ఒకటో తరగతి నుండి డిగ్రీ వరకు వసతితో పాటు చదువు కూడా ఉచితంగా పార్టీ. బాధ్యత తీసుకుంటుంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్. టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫ. మహిళా పట్టణ అధ్యక్షురాలు ఆర్ జయ ప్రధాన కార్యదర్శి జూపాక సంధ్య. మేకల సుగుణ. రసుల సత్యనారాయణ కవిత మంజుల అపర్ణ చోటు రాజేష్ జయశంకర్.. తదితరులు పాల్గొన్నారు

# బీసీ గర్జన విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ : నవంబర్:04



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ లో బీసీ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ గర్జన విజయవంతం అయింది అని బీసీ జెఏసి కో కన్వీనర్ తమ్మడబోయిన.అర్జున్ అన్నారు. కన్వీనర్ మారం శ్రీనివాస్, కోల సైదులు రాపోలు పరమేశ్ లు, గుడిపాటి కోటయ్య, తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ .ఈ సందర్భంగా సోమవారం మిర్యాలగూడ ఎన్ఎస్పి గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బీసీ గర్జన బహిరంగ సభ బీసీ కులాలు విద్యార్థి సంఘాలు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉద్యోగులు ప్రైవేటు ఉద్యోగస్తులు అన్ని సామాజిక ప్రజలు స్వచ్ఛందంగా భారీ ఎత్తున వచ్చి బహిరంగ సభను విజయవంతం చేసినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.. హక్కుల సాధన కొరకు జరిగే పోరాటం అంతం కాదు ఆరంభం అని అన్నారు.బీసీ లకు రాజ్యాధికారం సాధించే వరకు ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.ఈనెల 6 నుండి జరగనున్న సమగ్ర కుల గణన లో ప్రజలు తమ కులాన్ని నమోదు చేయించుకోవాలని అన్నారు.కుల గణన తో బీసీ ల భవిష్యత్ మారే అవకాశం ఉన్నదని అన్నారు.ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ వలన మెరిట్ సాధించిన బీసీ లు నష్ట పోతున్నారని అన్నారు.బీసీ ల సమస్యల పరిష్కారం కొరకు జరిగే పోరాటం లో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమం లోదాశరాజు జయరాజు, ఆవుల మహేష్, కంచి సత్యనారాయణ, నల్లగంతుల నాగభూషణం, పున్న రాములు, చేగొండి మురళి యాదవ్, ఈశ్వర చారి, మహేశ్వరపు రవి, సూదిన బోయిన శ్రీనివాస్, తిరందాసు వేణు,సింగు రాంబాబు, నేతి సత్యనారాయణ, పోగుల సైదులు, గంగాధర్, గుంజ కొండల్, గాదగోని మహేష్, శివ ప్రసాద్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు

E-Paper.prajagonthukadigital.net
ప్రజా గొంతుక
మంగళవారం05 నవంబర్2024

# గురుకులాలలో మెస్ మరియు కాస్మటిక్ చార్జీల పెంపుపై హర్షం వ్యక్తం చేసిన టీజీపీఏ

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ (టీ జి పి ఏ ) ఖమ్మం జిల్లా కమిటీ ఎస్ సి ఎస్ టీ బీ సీ మైనారిటీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థిని మరియు విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలు కాస్మాటికీస్ చార్జీలకు కృతజ్ఞతగా మధిర నియోజకవర్గం ముదిగొండ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల మరియు ముదిగొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని మరియు ఉపాధ్యాయులుమరియు పిల్లల అందరి సమక్షంలో.మెస్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు సంబరాలు అంబరాలు అంటే రీతిగా తెలంగాణ గురుకుల రాష్ట్ర సభ్యులు మరియు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి కోటా లోకేష్ పాల్గొని మాట్లాడుతూగత 15 సంవత్సరాల నుండి గురుకుల లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మెసే చార్జీలు పెంచకుండా కాలయాపన చేసినందుకు చాలామంది విద్యార్థిని మరియు విద్యార్థులు ఆరోగ్య రీతిగా చాలా సమస్యలు అనుభవించారు అని ఇప్పుడు ఈ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కు లకు రాష్ట్ర మరియు ఖమ్మం జిల్లా కమిటీ తరఫునుంచి ప్రత్యేకమైన కృతజ్ఞతా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.ఖమ్మం జిల్లా టీ జి పి ఏ అధ్యక్షులుగొల్లమందల శ్రీనివాస్ ఖమ్మం జిల్లా టీ జి పి ఏ ప్రధాన కార్యదర్శి పొట్ట పింజర చిట్టి బాబు ఖమ్మం జిల్లా టీ జి పి ఏ ఉపాధ్యక్షులు పోతుల సుదర్శన్ ముత్యాల రాజు ఖమ్మం జిల్లా టీ జి పి ఏ సహయ కార్యదర్శి చప్పడి అనూష వెంకట్రావు ఖమ్మం జిల్లా తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి అనిల్ కుమార్ ఖమ్మం జిల్లా టీ జి పి ఏ ఆర్గనైజర్ దర్శి కిరణ్ కుమార్ ఖమ్మం జిల్లా సాంస్కృతిక కల్చర్ కన్వీనర్ చాపల మడుగు కోటేశ్వరావు మధిరమండలం టీ జి పి ఏ అధ్యక్షులు కనకపుడి రాము తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ స్వర్గీయ గుండా మల్లేష్ పేరు పెట్టాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నిర్మించిన కూరగాయల సముదాయానికి అమరజీవి కామ్రేడ్ గుండమల్లేష్ గారి నామకరణం చేయాలని జిల్లా కలెక్టర్ కి మెమోరాండం ఇచ్చినారు బెల్లంపల్లి పట్టణంలో నిర్మించిన కూరగాయల మార్కెట్ కు అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ పేరు పెట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీగా జిల్లా కలెక్టర్ ని ప్రభుత్వాధికారులను కోరడం జరిగింది మున్సిపల్ యాక్ట్ కు వ్యతిరేకంగా అక్టోబర్ 27 తారీకు ఆదివారం రోజు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర మాజీ మంత్రి వర్యులు గడ్డం వెంకటస్వామి పేరును ప్రతిపాదించి తీర్మానించినారని కాంగ్రెస్ పార్టీ దేశంలోని రాష్ట్రాల్లో పేరు ప్రతిష్టలు కలిగిన నాయకులు అయినా హోదాకు తగినట్టుగా ఉండదని భారత కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయపడుతుంది మున్సిపల్ ఆక్ట్ 2019 ప్రకారం ఆ తీర్మానాన్ని రద్దుచేసి ప్రజాభిప్రాయం ప్రకారంగా గుండమల్లేష్ నామకరణం చేయమని ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశం లో ఏకగ్రీవంగా నిర్ణయించినారు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఫ్లోర్ లీడర్ గా కూరగాయల వ్యాపారులతోటి ప్రత్యక్ష సంబంధాలు కలిగి కష్టాలలో ఉన్నప్పుడు అన్ని విషయాలలో వారికి అండగా ఉండి పోరాడిన మహనీయుడు జిల్లా కలెక్టర్ బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్లో ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే చైర్పర్సన్ మున్సిపల్ కౌన్సిలర్లు పునరాలోచన చేసి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఎలాంటి అర్బటాల కు వెళ్లకుండా నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేసిన కామ్రేడ్ గుండా మల్లేష్ గారి పేరును ప్రతిపాదించి గౌరవ మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపురాజమౌళి సిపిఐ బెల్లంపల్లిమండల పార్టీ కార్యదర్శి బొంతలలక్ష్మీనారాయణ బి కే ఎం యు జిల్లా కార్యదర్శి గుండా.చంద్రమాణిక్యం బెల్లంపల్లి సిపిఐ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన పి నారాయణరావుపేట గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి సిపిఎం దుమ్ముగూడెం మండల కమిటీ, యలమంచిలి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో సిపిఎం మండల కమిటీ నాయకులు సోమవారం నిత్యవసర సరుకులను అందజేశారు. మండల పరిధిలోని పి. నారాయణరావుపేట గ్రామానికి చెందిన కూరం ప్రశాంత్ భార్య తన రోజువారి వ్యవసాయ పనుల నిమిత్తం పంట పొలాలకు వెళ్లిన సమయంలో తన ఇల్లు విద్యుత్ షాక్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ నేపథ్యంలో వారి ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా కాలిపోవడంతో వారు సర్వం కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో సిపిఎం దుమ్ముగూడెం మండల కమిటీ యలమంచిలి సీతారామయ్య ట్రస్ట్ ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి, చిరు ఆర్థిక సహాయం అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కారం. పుల్లయ్య మాట్లాడుతూ దాతలు ఎవరైనా ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శీను బాబు,స్థానిక ఎంపీటీసీ పెనుబలి సీతమ్మ, కూర్మం వీరభద్రం,పెనుబల్లి ప్రసాద్, కొమరం వీరాజ్, మడివి అర్జున్, జయమ్మ, కూరం పద్మ, వెంకటేశ్ ,శ్రీకాంత్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు
## ఇబ్బందులు కలుగకుండా కనీస మౌలిక వసతులు కల్పించాలని

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా కనీస మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కొత్తకోట మండలం కానాయపల్లిలో పి. ఏ .సి.ఎస్ ద్వారా ఏర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రాన్ని, మదనాపూర్ మార్కెట్ యార్డులో ఐ.కే.పి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కలక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరి ధాన్యం తమ శాతాన్ని, సన్న రకమా లేక దొడ్డు రకమా అనేది ఎలా తెలుసుకోవాలి అనే విషయాల పై కొనుగోలు కేంద్రాల సిబ్బందిని ప్రశ్నించారు. డిజిటల్ క్యాలిపర్ యంత్రం ఉపయోగించే విధానాన్ని పరిశీలించారు. సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధర క్వింటాలుకు రూ .2300 తో పాటు అదనంగా 500/- బోనస్ ఇవ్వడం జరుగుతుందని అందువల్ల సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సన్న రకానికి తేమ శాతం 14 ఉండాలని అదే దొడ్డు రకం అయితే 17 శాతం తేమ కలిగి ఉండాలని సూచించారు. దొడ్డు రకం వరి ధాన్యానికి మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 /- చెల్లించడం జరుగుతుంది. అయితె ఈ దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రాలను వేరుగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.ధాన్యం వర్ధానికి తడచిపోకుండ టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన వరి ధాన్యం బస్తాల పై కొనుగోలు కేంద్రం రిజిస్టర్ నెంబరు, క్రమ సంఖ్య, సన్న రకం లేదా దొడ్డు రకం అనేది గన్ని బ్యాగుపై ముద్రించాలని సూచించారు. రైతు తెచ్చిన ధాన్యం ఏ రకం అయినదో క్రాప్ బుకింగ్ సమయంలో నమోదు చేసిన వివరాలతోసరిచూసుకోవాలని సూచించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించడానికి ఎన్యుమరెటర్లు సుశిక్షులు కావడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సమగ్ర ఇంటింటికుటుంబసర్వేచేసేందుకుఎన్యుమరెటర్లుగాఉపాధ్యాయులను నియమించడంతో సోమవారం మధ్యాహ్నం నుండి అన్ని మండలాలు మున్సిపాలిటీల్లో ఎన్యూమరెటర్లకు మాష్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కొత్తకోట మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సమావేశ మందిరం, మదనపూర్ మండలానికి సంబంధించిన రైతు వేదికలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్వే చేయడంలో ఏ చిన్న అనుమానం లేకుండా పూర్తిస్థాయి శిక్షణ తీసుకోవడం చాలా ఆవశ్యకమని లేని పక్షంలో అనుమానంతో తప్పులు చేసే ప్రమాదం ఉంటుందన్నారు. అనుమానాలు ఏమున్నా నివృత్తి చేసుకోవాలని ఎన్యుమారేటర్లను సూచించారు.ఎన్యుమరెటర్లకు కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. సర్వే నమూనా ఫారాలు అందరికీ ఇవ్వడం జరిగిందని, వీటితో పాటు సర్వేకు అవసరమైన అన్ని మెటీరియల్ ఎన్యుమారెటర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. వాటిని పరిశీలించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ నుండి కేటాయించిన ఎన్యూమరెటర్ బ్లాక్ ఎక్కడుందో తెలుసుకొని కుటుంబ జాబితా తయారు చేసుకోవాలని, నవంబర్ 9 నుండి ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించాలని సూచించారు. సర్వేలోని ప్రశ్నావళిలో స్టార్ గుర్తు ఉన్న ప్రతి ప్రశ్నకు సమాధానం కోడ్ రూపంలో నమోదు చేయాల్సి ఉంటుందని, అందువల్ల పుస్తకంలో ఇచ్చిన అన్ని కోడ్ లను జాగ్రత్తగా చూసుకొని అవగాహన చేసుకోవాలని సూచించారు.సర్వే చేసిన నివేదికను ఏ రోజుకు ఆరోజు సంబంధిత పంచాయతీ సెక్రటరీలకు , మున్సిపల్ కమిషనర్ కు అప్పగించాలని, అదేరోజు ఆన్లైన్ లో డాట నమోదు చేసి రిపోర్టులను జాగ్రత్తగా భద్ర పరచేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రతి ఎన్యూమరేటర్ కు తన బ్లాక్ పరిధి ఎక్కడి నుండి ఎక్కడ వరకు ఉందో స్పష్టంగా తెలుసుకోవాలని అందుకు పంచాయతీ సెక్రటరిలు, మున్సిపల్ వార్డు అధికారులు బాధ్యతతీసుకొనిఎన్యుమరెటర్లకు చూపించాలని ఆదేశించారు. కొత్తకోట మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, మదనాపూర్ మండలం ప్రత్యేక అధికారి మల్లికార్జున్, తహసిల్దార్ అబ్రహం లింకన్ ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఉపాద్యాయులు, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు





# వనపర్తి రూరల్ పోలీస్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక




చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి రౌడీ షీటర్లు,సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసుకోవాలి మంగళవారం రోజు వనపర్తి జిల్లా పరిధిలోని వనపర్తి రూరల్ పోలీస్టేషన్ ను వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించి, పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఏ ఏ ప్రాంతాలలో నేరాలు, ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ 2 వ ఎస్సై,బాలయ్య ను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులు,సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను,ఫైళ్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ,ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. విధుల పట్ల అంకితభావం ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు.వనపర్తి మండలంలోఅనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీచేయాలనిసూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు.

ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలా చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో మరియు ప్రజలకు విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై ఉక్కుపాదం మోపాలని అన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన కొండూరు భాస్కర్ ..



వలిగొండ నవంబర్ 04 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ.పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు ఎంఎస్ గౌడ్ మాతృమూర్తి అంజమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు మెడికల్ షాపు యజమాని.. కొండూరు, భాస్కర్. ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు .. ఈ కార్యక్రమంలో గరిసె రవి, బత్తిని పాండు, గుండాల సాయి, గంజి ఉపేందర్, ప్రవీణ్, సోమేశ్ దుర్గయ్య, వెంకటేష్, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 6 న సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయండి

/సిపిఎం చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని నేలపట్ల గ్రామ పరిధిలో రాయల్ గార్డెన్ లో నవంబర్ 6వ తేదీన నిర్వహిస్తున్న సిపిఎం మండల 8వ మహాసభ కు పార్టీ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు పిలుపునిచ్చారు.మండల కార్యదర్శి వర్గ సభ్యులు మండల కమిటీ సభ్యులు శాఖా కార్యదర్శులు పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మాహా సభను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము గంగాదేవి సైదులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, మార్కెట్ సౌకర్యం కల్పించాలని, పండిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని, ఈ ప్రాంతంలో ధాన్యం కొనుగోలు ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని, తూకంలో జరుగుతున్న రైస్ మిల్లులో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని రైతాంగానికి అండగా ఉండి సమరశీల పోరాటాలు నిర్వహించింది సిపిఎం పార్టీ అని తెలియజేశారు. మూసి జలవిష కాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని ప్రజలను కదిలించి పాదయాత్రలు నిర్వహించింది సిపిఎం మని అన్నారు. పిల్లాయిపల్లి కాలువను పూర్తిస్థాయిలో పూర్తిచేసి చౌటుప్పల్ ప్రాంతం వరకు సాగునీరు అందించాలని పోరాడిందని, ఇంకా వృత్తిదారుల పక్షాన, వ్యవసాయ కూలీలు, ఉపాధి కార్మికుల పక్షాన, సంఘటిత ఆ సంఘటిత కార్మికుల పక్షాన, విద్యార్థి యువకుల సమస్యల పైన, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విద్యా, వైద్యం, ఉపాధి కోసం కూడా పోరాటాలు నిర్వహించామని ఈ మహాసభల సందర్భంగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకుని మండల సమగ్ర అభివృద్ధి కోసం తీసుకో పోయేపోరాటాల గురించి ఈ మహాసభలో చర్చించబోతున్నామని సైదులు తెలియజేశారు. ఈ మహాసభలను చౌటుప్పల ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సిపిఎం పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని తెలియజేశారు. ఈ మాహ సభను ఉత్సాహపూరితంగా జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

# మతోన్మాద రాజకీయాలు దేశానికి ప్రమాదం

/ఎండి జాంగిర్ భువనగిరి జిల్లా సిపిఐఎం కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్






మతోన్మాద రాజకీయాలు దేశానికి ప్రమాదమని సిపిఐఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చౌటుప్పల మున్సిపాలిటీ రెండవ మహా సభ స్థానిక తంగడిపల్లి రోడ్డు లో గల పిబి గార్డెన్స్ నందు అవ్వాలి రామేశ్వరి అధ్యక్షతన మహాసభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో అశాంతి అలజడి తుందని మతం వేరు అని రాజకీయం వేరని రాజ్యాంగం పేర్కొంటే దీనికి భిన్నంగా బిజెపి సర్కారు మతాన్ని రాజకీయాలను కలగా పులగం చేసింది ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధిపై కేంద్రీకరించకుండా ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి మాట్లాడుతున్నారు మత రాజకీయాలను వ్యతిరేకించాలని ప్రజల్ని కోరారు గత 15లుగా బిజెపి పాలనలు నిరుద్యోగాన్ని పెంచింది మహిళలపై దాడులు తీవ్రతరం అయ్యాయి సామాన్యుల ఆదాయాన్ని కొల్లగొట్టే విధంగా ధరల పెరుగుదల ఉన్నది అనేక వాగ్దానాల చేసిన బిజెపి పరిపాలనలో వైఫల్యం హి చెందింది అని అన్నారు తదనంతరం చౌటుప్పల సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు కల్లూరి మల్లేశం మాటూరి బాలరాజు బట్టుపల్లి అనురాధ బూర్గు కృష్ణారెడ్డి ఎండి పాషా బండారు నరసింహ గోశిక కరుణాకర్ గొపగోని లక్ష్మణ్ ఆకుల ధర్మయ్య శ్రీనివాస్ అవ్వాలి రామేశ్వరి మల్లేశం యు రమేష్ కామిశెట్టి ప్రభాకర్ ఆర్టీవో పాషా బొడ్డు అంజిరెడ్డి ఎండి ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అద్వర్యంలో ఇంటింటి సమగ్ర సర్వే శిక్షణా కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: హాలియా: నవంబర్: 04

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ ,కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించుటలో భాగంగా టీచర్లను, ఆర్ పిలను ఎన్యుమరేటర్లగా నియమించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణా కేంద్రాన్ని పర్యవేక్షించిన నల్లగొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాటి .ఇట్టి కార్యక్రమంలో డీఈవో బి. బిక్షపతి మున్సిపల్ కమిషనర్ యం రామదుర్గారెడ్డి టిపిఓ వి .సోమయ్య మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్ మరియు మున్సిపల్ కార్యాల సిబ్బంది మొత్తం పాల్గొన్నారు

# ఆరంభమైన కార్తీక మాసం



శివాలయాల్లో తొలి కార్తీక సోమవారం పూజలు
పలు శివాలయాల్లో పోటెత్తిన భక్తులు



ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్4) సూర్యాపేట: ఈ నెల రెండు నుంచి ఆరంభమైన కార్తీకమాసం డిసెంబర్ ఒకటో తారీకు వరకు కార్తీక మాసం ఉంటుంది. కాగా కార్తీకమాసంలో పరమశివునికి పాలాభిషేకం, రుద్రాభిషేకం, మహిళలు ఉసిరికాయలతో, గుర్గులలో దీపాలు వెలిగిస్తూ, హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో బిల్వార్చనతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిల్లల మర్రి దేవాలయంలోని శివాలయాల్లో సంతోష్ శర్మ, విద్యానగర్ లోని రామలింగేశ్వర దేవాలయంలోని శివాలయంలో రెంటాల సతీష్ శర్మ, శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయంలోని శివాలయంలో అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మాసం అత్యంత శివునికి ప్రీతి కరమైన మాసం కావడంతో వివిధ స్వాముల మాలాధారణ కూడా ధరిస్తుంటారు. శివాలయాల్లో తొలి సోమవారం కావడంతో కార్తీకమాసం సందర్భంగా భక్తులు పోటెత్తారు.కృత్రికా నక్షత్ర సమీపంలో చంద్రుడు సంచరించడం వలన ఆనెలకు కార్తీకమాసం అనే పేరు వచ్చిందని తెలిపారు. న కార్తీక సమోమాసః అని స్కంద పురాణం చెబుతుంది. అంటే కార్తీకంతో సమానమైన మాసం లేదని అర్థం. శివకేశవులకు అత్యంత ఇష్టమైన ఈ నెలలో భగవంతుడిని భక్తితో మనసారా తలుచుకొని దీపం వెలిగిస్తే సకల పుణ్య నదుల్లో స్నానం చేసిన ఫలం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీకమాసాన్ని ఆచరిస్తే సకల శుభాలు కలుగుతాయని , ప్రతీతి.

# వలిగొండకు.ఈనెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్ 4 ప్రజా గొంతుక ప్రతినిధి



ఈనెల 8 శుక్రవారం నాడు వలిగొండ మండలంలోనీ.సంగెం గ్రామ మూసి వంతెన వద్ద మూసి. పునర్జీవం పై రైతులతో కులవృత్తులతో మాట్లాడి మూసి వెంట.పాదయాత్రగా వెళ్తూ మూసి స్థితిగతులను తెలుసుకుంటారు అని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సన్నిహితుల ద్వారా సమాచారం

# ఉమామహేశ్వర క్షేత్రంలో పల్లకి సేవలో పాల్గొన్న

## అచ్చంపేట సివిల్ కోర్ట్ జడ్జి శ్రీ విజయ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన క్షేత్రంలో కార్తీక మాసం తొలి సోమవారం రోజు పల్లకి సేవలో పాల్గొన్న అచ్చంపేట సివిల్ కోర్ట్ జడ్జి శ్రీ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవాలయం ఈ.ఓ శ్రీనివాస్,డైరెక్టర్ వినోద్, ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్(రామప్ప) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. గోపాలరావు



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు నవంబర్ 4: వెంకటాపూర్ (రామప్ప) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని వార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండి అంకిత భావంతో సేవలను అందించాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్య క్రమాలైన మాతా, శిశు ఆరోగ్యం లో గర్భిణీ స్త్రీల నమోదు వంద శాతం చేయాలని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలను అయ్యేటట్టు చూడాలని, అలాగే సి. సెక్షన్ రేటును తగ్గించాలని తెలిపారు. అదేవిధంగా ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లోని రోజువారి ఓ.పి సేవలు, ఈ సంజీవని సేవలు పెరగాలని, హెల్త్ మేళా కార్యక్రమాలను రెగ్యులర్గా నిర్వహించాలని , అసంక్రమిక వ్యాధులైన హైపర్ టెన్షన్, మధుమేహ పరీక్షలను చేసి ఆశా కార్యకర్తల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసే మందులు ప్రజలకు అందించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా వ్యాధి కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగు,చికెన్ గున్యా లాంటి వ్యాధులపై నిరంతర నిఘాట్ కార్య క్రమాలైనా ఆంటీ లార్వా మేజర్స్ ను చేయాలని, సిబ్బందికి తెలిపారు. టీబి నియంత్రణ కార్యక్రమాలలో తెమడ పరీక్షలు, కేసుల నమోదు, కేసులను ఆన్లైన్ చేయడము మొదలగు కార్యక్రమాలను నిర్వహించా లని డి ఎం ఎన్ హెచ్ ఓ గోపాల్ రావు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ (రామప్ప) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, ఫార్మసిస్టు, ఆరోగ్య కార్యకర్తలు ,ఎన్సిడి స్టాప్ నర్సు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడాది ముగుస్తుంది.. గ్యారంటీలు, డిక్లరేషన్లు ఎటు పోయాయి..?

మహిళలకు తులం బంగారం, స్కూటీలు ఎక్కడికిపోయాయో..?
బీజేపీ అధికార ప్రతినిధి డా. శ్రీనివాస్ సోలంకి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




కాంగ్రెస్ భారత ప్రజలను గారడీలతో మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తోందని బీజేపీ అధికార ప్రతినిధి డా. శ్రీనివాస్ సోలంకి అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు అస్తవ్యస్తంగా తయారు అయ్యాయి అన్నారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు.ఏడాది ముగుస్తుంది గ్యారంటీలు, డిక్లరేషన్లు ఎటు పోయాయి..? కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. కుట్రలు, కుయుక్తలె కాంగ్రెస్ నైజం అని ఆయన విమర్శించారు. అంతులేని హామీలు, ఆచరణకు సాధ్యంకాని హామీలు, మోసపూరితమైన హామీలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది.. హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం నిస్సహాయత స్థితిలో ఉండిపోయిందన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి భార్య 15 ఎకరాల ప్రభుత్వ భూమిని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకుందని అయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ భరి తెగించి ప్రవర్తిస్తోందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అమలు కానీ హామిలిచ్చి పది నెలలో ప్రజల నమ్మకం కోల్పోయిందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు అమలయ్యే సంక్షేమ పథకాలను అటకెక్కించిందన్నారు. హామీల పేరుతో ప్రజల ఓట్లను కాంగ్రెస్ దండుకుంటుందన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే ఇచ్చిన గ్యారంటీలు ఎక్కడికిపోయాయి అని కర్ణాటక, తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన ఆర్థిక స్థితి గ్రహించకుండా అంతులేని, ఆచరణకు సాధ్యంకాని హామీలు ఇస్తుందని, హిమాచల్ ప్రదేశ్ లో ఏ ఒక్క రంగం పని చేయకుండా నిస్సహాయ స్థితిలో ఉందన్నారు. తెలంగాణలో అమలు అయ్యేది ఒక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అన్నారు. కర్ణాటక రాష్ట్రం దివాలతీసే పరిస్థితి ఏర్పడిందని, కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవినీతి విలయ తాండవం చేస్తుందన్నారు. అశోక్ నగర్ లో నిరుద్యోగ యువత ఆకలి కేకలను పోలీస్ లాఠీలతో అణిచి వేస్తున్నారు. బీఆర్ఎస్ కు కాంగ్రెస్ కు తేడా ఏంటో కాంగ్రెస్ నేతలు చెప్పాలన్నారు. ఏడాది కాకముందే దాదాపు లక్ష కోట్ల అప్పు తీసుకుంది. అప్పులు తేవడం కోసం టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశారన్నారు. అరకొర రుణమాఫీ చేసి పూర్తిగా చేసినట్లు అబద్ధాలు చెబుతుంది. ఏ పంటకు బోనస్ ఇవ్వలేదు.. సిగ్గు లేకుండా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు తెలంగాణలో 31వేల కోట్ల రుణమాఫీ జరిగిందని ప్రచారం చేస్తున్నారన్నారు. 16,41, 428మందికి ఇంకా రుణమాఫీ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ఎంత రుణమాఫీ జరిగిందో ప్రజల ముందు పెట్టాలన్నారు. మహిళలకు తులం బంగారం, స్కూటీలు ఎక్కడికిపోయాయో తెలపాలన్నారు. కొండంత హామీలు ఇచ్చి.. ఎలుకంత హామీలను కూడా అమలు చేయలేదు.. దేశానికి కాంగ్రెస్ పార్టీ శనిలా ఉందన్నారు.

## ఘనంగా కార్తీక సోమవారం పూజలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు శివాలయాల్లో సోమవారం భక్తులు తెల్లవారుజాము నుండే పలు శివాలయాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. కాసర బాధలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, తహసిల్దార్ రోడ్ లోని విశ్వనాథ స్వామి దేవాలయం, విద్యానగర్ చౌరస్తాలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పాత బస్టాండ్ రోడ్ లోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సంతోషిమాత దేవాలయంలో వేం చేసి ఉన్న శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి వారి స్వస్థలతో అభిషేకాలు నిర్వహించుకున్నారు. కార్తీకమాసంలో విశేషమైన శ్రీ రామా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాభిషేకం శివలింగాకృతిలో దీపోత్సవం ఆకాశపూజ దీప పూజలు నిర్వహించారు. భక్తులకు కార్తీక పురాణాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ కమిటీ సభ్యులు సోమ శ్రీశైలం, బెలిదే అశోక్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, యామా వెంకటేశ్వర్లు ముదిరెడ్డి లింగారెడ్డి పాలవరపు రామమూర్తి, బ్రాహ్మ%శీ%డ్ల పల్లి దేవి దత్తు ,కర్నాటి సూర్య కళ, ముదిరెడ్డి ప్రభావతి, యామా విజయలక్ష్మి, ప్రొద్దుటూరి విజయలక్ష్మి, దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ధరూరి కృష్ణమాచార్యులు రామ్ నారాయణ పాండే, జగదీశ్వరి దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి

బెక్కంటి ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



నరసాపురం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధే లక్ష్యంగా అంకితభావంతో పనిచేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం కాంప్లెక్స్ పరిధిలోని 25 పాఠశాలల ఉపాధ్యాయులతో నరసాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ కె దశమ్ బాబు మాట్లాడుతూ ప్రధాన ఉపాధ్యాయుని సందర్శన తమకు ఎంతో మనోధైర్యాన్ని పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలను సాధిస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో కాంప్లెక్స్ అన్ని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రధాన ఉపాధ్యాయుని స్ఫూర్తితో విద్యార్థి కేంద్ర బోధన చేసి, మంచి ఫలితాలను సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలల్లో సహ పాఠ్యాంశాలపై దృష్టి సారించాలని బెక్కంటి కోరగా దానికి స్పందిస్తూ ప్రధానోపాధ్యాయులందరూ కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులు అందరూ కలిసి కాంప్లెక్స్ స్థాయిలో స్పోర్ట్స్ డే/ ప్లే డే నిర్వహించి విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపాలని ఏకగ్రీ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ జి దుర్గారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ సమిష్టి కృషితో అంకితభావంతో పనిచేస్తే మనం అనుకున్న లక్ష్యాలను చేరటం పెద్ద కష్టతరం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమములోపాల్గొన్న ప్రధానోపాధ్యాయులుకె. దసంబాబు, పి. నిశ్చల్ కుమార్, డి రాంబాబు, వి రాంబాబు, ఆర్ నాగరాజు, ఎస్ శ్రీనివాస్, కే చిట్టి బాబు, కే భద్రయ్య, సిహెచ్ లక్ష్మీపతి, ఎం సారయ్య ,ఎస్ శ్రీనివాసరావు ఎం కిషన్, ఎస్ రమేష్ బాబు, సిహెచ్ నాగేంద్రకుమార్ ఎం జయవర్ధన్, దుర్గాదేవి, సుజాత, జ్యోతి, అనురాధ, సౌజన్య ,పుష్పశ్రీ ,ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన అక్షర

అక్షరని సన్మానించిన యువజన సంఘాల నాయకులు పాఠశాల సిబ్బంది



ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల కేంద్రంలోని చౌడాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థి అక్షర తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కబడ్డీ పోటీలకు ఎన్నికైనందుకు సోమవారం రోజున చౌడాపూర్ మండల నాయకులు అక్షర ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి,పిఈటి ఇసన్ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్,పాఠశాల చైర్మన్ అలవెలు,సలీమ్,జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి .వెంకటేష్, రాము,రాజు,మణికంఠ,గోపాల్, బాల్ రాజ్,ప్రభు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడాల్లో సెయింట్ మేరీస్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



చదువుతో పాటు క్రీడాల్లో సెయింట్ మేరీస్ విద్యార్థులు ప్రతిభవంతులు అని పాఠశాల కరెస్పాండంట్ ప్రిన్సిపాల్ శౌరెడ్డి అన్నారు. అందుకు నిదర్శనం జగిత్యాలలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 14ఇయర్స్ ఖో ఖో విభాగంలొ కె.అఖిల్ స్టేట్ లెవెల్ కి సెలెక్ట్ కావడం తోపాటు సుల్తానాబాద్ లొ జిల్లా స్థాయి అండర్ 17 ఖో ఖో విభాగంలొ ఉమ్మడి జిల్లాకు కె.మహాలక్ష్మి సెలక్ట్ కావడం, పెద్దపల్లి లొ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ విభాగంలొ జి.సిధార్థ డిస్కస్ త్రో లొ మొదటి స్థానం, రన్నింగ్ 600 మీటర్లలో రెండొవ స్థానం,ఎస్.అశ్విత డిస్కస్ త్రో లొ రెండొవ స్థానం సాధించి ఉమ్మడి జిల్లాల స్థాయికి ఎంపిక కావడం నిదర్శనం అన్నారు. మున్ముందు రాష్ట్ర, దేశ స్థాయిలలో ఆడి బంగారు పథకాలు సాధించి సుల్తానాబాద్ పేరు నిలపాలని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థుల ఎంపిక పట్ల సెయింట్ మేరీస్ స్కూల్ కరెస్పాండంట్, ప్రిన్సిపాల్ శౌరెడ్డి, వ్యాయామ ఉపాధ్యయలు కె.ప్రవీణ్, రాకేష్, ఉపాధ్యయని ఉపాధ్యయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప.
లప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

నాణ్యమైనపత్తిఉత్పత్తికితెలంగాణరాష్ట్రంలోని జోగులాంబగద్వాలజిల్లాఅలంపూర్,నియోజకవర్గం ఎంతో ప్రసిద్ధి గాంచిందని అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డిదొడ్డెప్పతెలిపారు.ఉండవెల్లి మండలం వరసిద్ధివినాయకజిన్నింగ్ మిల్లు పత్తి కొనుగోలు కేంద్రంలను అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డిదొడ్డెప్పఅధికారులతోకలిసిసోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించినపత్తిపంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చివిక్రయించాలన్నారు. పత్తి క్వింటాల్ ధరరూ7521/- రూపాయలుగా ప్రభుత్వంమద్దతు ధరప్రకటించడంజరిగింది. కావున రైతులు ఊనాణ్యమైన పత్తినీ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలకువిక్రయించాల నీ చైర్మన్ దొడ్డప్పరైతులకు తెలియజేశారు.కొనుగోలు కేంద్రం దగ్గర ఎలాంటి మధ్యవర్తుల ను,దళారులనుసంప్రదించకుండా నేరుగా రైతులుపత్తినివిక్రయించాలని మార్కెట్ యార్డ్ చైర్మన్,దొడ్డప్పసూచించారు. కొనుగోలుకేంద్రాల దగ్గర ఎలాంటిసమస్యలుఉన్న రైతులుతమ దృష్టికి తీసుకురావాలని అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప తెలిపారు.ఈ,కార్యక్రమంలోగద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, మాజీ ఆర్డీఎస్ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా కిసాన్ అధ్యక్షుడు నాగరాజు,మార్కెట్,యార్డ్ డైరెక్టర్లు,జోగులాంబ ఆలయ ధర్మకర్తలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు



## మాజి ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపిటిసి పల్లా సురేష్, తండ్రి, తల్లి పల్ల సరోజన సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పల్లా రమేష్, సీనియర్ జర్నలిస్ట్ పల్లా మహేష్, పల్లా శ్రీనివాస్ వారినీ ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు సోమవారం పరామర్శించారు. వారి తల్లిదండ్రుల చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. వారి మృతికి కారణాలు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ,జిల్లా జడ్పిటిసి మాజీ వైస్ చైర్ పర్సన్ రేణుక రాష్టనర్సు, కదంబ పూర్ మాజీ సర్పంచ్ కోడం అజాయ్, పడాల సతీష్, మహేందేర్ , జూపల్లి రాజేశ్వరరావు ,ఫకీర్ యాదవ్, సంపత్ ,తదితరులు పాల్గొన్నారు

# ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేత

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
రాజయ్య నగర్ క్రాంతి పురం ఆదివాసి గ్రామాల్లో ప్రాథమిక పాఠశాల నిర్మించాలి
మూల ఆదివాసి గిరిజన సంఘం డివిజన్ అధ్యక్షుడు ఆంధ్రయ్య




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సుబ్బంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆదివాసి గ్రామాలైన రాజయ్య నగర్ గ్రామం మరియు క్రాంతి పురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని మూల ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం అధికారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మూలా ఆదివాసి గిరిజన సంఘం డివిజన్ అధ్యక్షుడు 30 సంవత్సరాలుగా ఈ గ్రామంలో నివాసం ఉంటున్నామని అడివిని ఆధారం చేసుకొని బ్రతుకుతూ వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు ఈ రెండు గ్రామాల పరిధిలో బడికి వెళ్లడానికి అర్హత కలిగినటువంటి విద్యార్థులు సరిపడా ఉన్నారని అయినప్పటికీ కూడా ఇక్కడ ప్రాథమిక బడి ప్రభుత్వం నిర్మించలేదని అన్నారు దాని కారణంగా ఇక్కడ విద్యార్థులు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇతర పంచాయతీలోని బడికి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆ సందర్భంలో విద్యార్థులు అనేక రకాల ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు కుక్కలని ప్రధాన రహదారిపై జరిగే ప్రమాదాలని మరియు పిల్లలు దారి తప్పిపోవడం లాంటి ప్రమాదాలు జరుగుతాయని జరిగే అవకాశం ఉందని అన్నారు ఈ భయంతోటే చదివించాలని కోరుకున్న తల్లిదండ్రులు బడికి పంపించడం లేదని దాని కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు కావున పెద్ద మనసుతోటి అధికారులు ఈ సమస్యని అర్థం చేసుకొని ఈ ఈ రెండు గ్రామాలలో కలిపి ఒక ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి న్యాయం చేయాలని కోరారు.

## జిల్లా వైద్యాధికారి ని డిఎచ్ఎంఓ మర్యాదపూర్వకంగా కలిసిన బి స్ యు మరియు ఏవీఎస్ఎఫ్ నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 04హనుమకొండ జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా వైద్య అధికారి డిఎచ్ఎంఓ అల్లం అప్పయ్య ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంద సురేష్ మరియు ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ తెలిపారు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పేరుతో దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్ లపై చర్యలు తీసుకోవాలని డెంగ్యూ జ్వరాలపై మరియు గ్రామాలలో వైరల్ ఫీవర్లపై అందరికీ ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఏపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ తెలిపారు.

# అరెస్టులతో మా పోరాటం ఆపలేరు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఏడాది కాలంగా అడిగిన పెండింగ్ బిల్లులు ఇవ్వక పోవటంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నామని, పెండింగ్ బిల్లులని వెంటనే విడుదల చెయ్యాలని కోరుతూ శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచులను అరెస్ట్ చేయటం సరికాదు అని బచ్చన్నపేట మండలంలోని మాజీ సర్పంచులు అన్నారు . అరెస్టు చేయడం కాదు రావాల్సిన పెండింగ్ బిల్లులని కూడ జాప్యం లేకుండా విడుదల చెయ్యాలి అని వారు కోరారు. అరెస్టులతో మా పోరాటం ఆపలేరు అని అన్నారు. బచ్చన్నపేట మండల మాజీ సర్పంచ్లు నరెట్ల బాల్ రెడ్డి ,వడ్డేపల్లి మల్లారెడ్డి ,ముసిని రాజు గౌడ్ ,భవాని శశిధర్ రెడ్డి, తార శ్రీధర్ ,శివరాత్రి రాజనర్సు , మహమ్మద్ ఆజాం, కోనేటి స్వామి పర్వతం మధు ప్రసాద్, ఉన్నారు.





# కామ్రేడ్ నల్ల నరసింహులు విగ్రహావిష్కరణకు తరలిరండి

ప్రజా గొంతుక/రఘునాథపల్లితెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరుడు నల్ల నర్సింహులు విగ్రహాన్ని జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరణకు పద్మశాలి చేనేత కార్మికులు తరలిరావాలని జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత పిలుపునిచ్చారు సోమవారం ఆయన మాట్లాడుతూ పద్మశాలి కుటుంబంలో పుట్టి ఉమ్మడి రాష్ట్రంలో అనేక భూ పోరాటాలు చేసి పేదల పక్షాన నిలిచిన నల్ల నర్సింహులు ఆశయ సాధన కోసం ప్రతి పద్మశాలి చేనేత కార్మికులు కృషి చేయాలని.. ఆయన విగ్రహానికి నివాళులర్పిస్తూ అనంతరం బహిరంగ సభ ఉంటుందని ఆయన తెలిపారు.



# హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా టీజేఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**టీజేఏ వ్యవస్థాపకులు ఎన్.యు.జె (ఐ) మాజీ జాతీయ అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్, టిజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా**

సూర్యాపేట జిల్లా బ్యూరో ప్రజగొంతుక న్యూస్ నవంబర్ 04సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఉర్దూఘర్ అండ్ షాదీఖానాలో సోమవారం తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్(టీజేఏ)రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని టీజేఏ అధ్యక్షులు రమణారావు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా టీజేఏ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలోనికి విచ్చేసిన రాష్ట్ర కమిటీ సభ్యులను సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని అక్రిడేషన్ కమిటీలో టీజేఏ ఉండాలని యూనియన్లతో సంబంధం లేకుండా ప్రతి జర్నలిస్టుకు టీజేఏ అండగా ఉంటుందని రాష్ట్ర కమిటీని కోరారు అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీజేఏ వ్యవస్థాపకులు ఎన్.యు.జె (ఐ) మాజీ జాతీయ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు ఉప్పల లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ రాజేంద్రనాథ్ ,ఉపాధ్యక్షులు సిహెచ్ నీలకంఠం, ఖాసిం, కోశాధికారి ఖలీల్ అహ్మద్, రఫీ ఘోరీ,టీజేఏ నల్గొండ జిల్లా అధ్యక్షులు వాసు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శేఖర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగస్వామి లతో కలిసి మాట్లాడుతూ గత 10 ఏళ్లలో గత తెలంగాణ ప్రభుత్వంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ను 33 జిల్లాలలో చోటు లేకుండా జాతీయ పార్టీల పేరున పక్కన పెట్టారని కానీ తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్రంలో ఉన్న అసోసియేషన్లను మించి జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగి ఉందన్నారు.రానున్న అక్రిడేషన్ కమిటీలలో టీజేఏ ఉండేలా సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి విన్నవించడం జరిగిందని రానున్న రోజులలో ప్రతి జిల్లాలో అక్రిడేషన్ కమిటీలలో టీజేఏ ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగు సంఘాలు మాత్రమే ప్రభుత్వ గుర్తింపు పొంది కొనసాగుతున్నాయని వాటిలో మనది కూడా ఒకటని ప్రతి ఒక్క జర్నలిస్టు సగర్వంగా యూనియన్ లో పనిచేయవచ్చు అన్నారు జర్నలిస్ట్ అనే వ్యక్తి బెదిరింపులకు పాల్పడవద్దని అలా బెదిరించి వసూలు చేసే వారి పక్షాన టీజేఏ నిలవదని కూడా తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో ఎక్కడి జర్నలిస్టుల కైనా ఏ సంఘమైన ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు ఉన్న అత్యున్నత వైద్యం అందేలా చూస్తానని యూనియన్లకు సంబంధం లేకుండా టీజేఏ స్పందించాలన్నారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు సైదా ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి, షేక్ మగ్బుల్ పాషా, కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బయ్యారపు రవీంద్ర, భీమ పంగు వెంకటేశ్వర్లు,నాగేంద్ర చారి, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడిగా ఒడ్డాల మల్లేష్.

**ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాప్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.**

ములుగు నవంబర్ 4: కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘన్న ఆదేశాల మేరకు, ములుగు జిల్లా సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడిగా ములుగు మండలం, కాసిందేవిపేట గ్రామానికి చెందిన ఒడ్డాల మల్లేష్ యాదవ్ ను నియమించారు.. ఈ యొక్క నియామక పత్రాన్ని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న చేతుల మీదుగా అందించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో పాటలు రాసి, పాడి ఆనాటి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజలను చైతన్యపరిచి కాంగ్రెస్ పార్టీతోనే ఏదైనా సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ కోసం, పార్టీ గెలుపు కోసం పనిచేసిన కళాకారుడు



మల్లేష్ యాదవ్ అని పైడాకుల అశోక్ కొనియాడారు.